## ఏసియా పసిఫిక్ నెట్‌వర్క్ (ఏపీఎన్) ఛైర్మన్‌గా ఎస్.రఘుపతి

* వరల్డ్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ - ఏసియా పసిఫిక్ నెట్‌వర్క్ (ఏపీఎన్) ఛైర్మన్‌గా భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.రఘుపతి రెండోసారి ఎంపికయ్యారు.



* ఎస్.రఘుపతి 2023, జూన్ 30 వరకు ఏపీఎన్ ఛైర్మన్‌గా ఆయన కొనసాగనున్నారు.
* ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌కు ఇన్‌ఛార్జ్‌గా కూడా రఘుపతి వ్యవహరిస్తున్నారు.
* ప్రపంచ వ్యాప్తంగా హరిత భవనాలను ప్రోత్సహించే లక్ష్యంతో పనిచేస్తున్న ఏపీఎన్‌లో 15 దేశాలకు పైగా సభ్యత్వం ఉంది.

## ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(CEO)గా కర్ణం శేఖర్

* 2019 ఏప్రిల్‌లో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, హోల్ టైమ్ డైరెక్టర్ హోదాలో బ్యాంకులో చేరిన శేఖర్‌ను సీఈఓగా నియమితులయ్యారు.



* ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ) మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కర్ణం శేఖర్ నియమితులయ్యారు.
* ఎస్బీఐలో ప్రొబేషనరీ ఆఫీసర్ (పీఓ)గా బ్యాంకింగ్ రంగంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు.
* డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ క్రెడిట్ ఆఫీసర్, దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ట్రెజరీ మేనేజర్‌గా సేవలందించారు.
* దేనా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓగానూ పనిచేశారు.

Founded: 10 February 1937; 82 years ago
Founder :M. Ct. M. Chidambaram Chettyar
Headquarters:Chennai, Tamil Nadu, India

## కాలుష్య రహితంగా ఆంధ్రప్రదేశ్ ప్రధాన నగరాలు

* ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు నగరాలను కాలుష్యరహితంగా తీర్చిదిద్దడానికి ఎంపిక చేసినట్లు



* కేంద్ర పర్యావరణశాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ జూలై 1న ప్రకటించారు.
* దేశంలో కాలుష్యం బారిన పడిన నగరాలను కాలుష్యరహితంగా మార్చేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం ప్రారంభించింది.
* దేశంలోని వివిధ నగరాల్లో గాలి నాణ్యతకు సంబంధించిన డేటా ప్రతిపాదికన, ప్రపంచ బ్యాంక్ నివేదిక ఆధారంగా దేశంలోని 102 నగరాలు కాలుష్యం బారినపడినట్లు గుర్తించారు.

## 500 ఏళ్లనాటి గురుద్వారాను భారతీయుల కోసం తెరిచిన పాకిస్తాన్.



* పాకిస్తాన్‌లోని సియాల్‌కోట్‌లో 500 ఏళ్ల నాటి గురుద్వారా దర్శనానికి నేటి నుంచి భారతీయ సిక్కులను

అనుమతిస్తున్నట్టు వెల్లడించారు.
* ఇప్పటివరకు పాకిస్తాన్‌లో ఉన్న గురుద్వారాకు యూరప్, కెనడా, అమెరికా నుండి వచ్చే సిక్కులకు మాత్రమే అనుమతి ఉంది.
* ఈ జాబితాలో భారతీయ సిక్కు యాత్రికులను కూడా చేర్చాలని పంజాబ్ గవర్నర్ మొహ్మద్ సర్వార్ ఆదేశించారు.
* పంజాబ్‌లోని గురుద్వారాను దర్శించుకునేందుకు పాకిస్తాన్, యూరోప్, కెనడా, అమెరికాలకు చెందిన యాత్రికులకు ఇప్పటికే అనుమతి ఉంది.
* భారత సిక్కు యాత్రికులు సిక్కు మత స్థాపకుడైన గురునానక్‌తోపాటు ఇతర సిక్కు గురువుల జయంతి, వర్ధంతి సందర్భాల్లో పాకిస్తాన్‌లో గురుద్వారాను సందర్శిస్తుంటారు.

## అగ్రికల్చర్ మిషన్ సభ్యులుగా బోయ నరేంద్ర, డాక్టర్ మల్లారెడ్డి



*'అగ్రికల్చర్ మిషన్' సభ్యులుగా బోయ నరేంద్రబాబు(రాజారాం), ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవీ మల్లారెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
* అగ్రికల్చర్ మిషన్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరిస్తారు.
* వైస్ చైర్మన్‌గా నాగిరెడ్డిని నియమించారు.
* అగ్రికల్చర్ మిషన్‌లో ఇతర సభ్యులుగా వ్యవసాయ, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, పశుసంవర్ధక శాఖ మంత్రులు, ఆయా శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు.

## (ఇస్టా) ఉపాధ్యక్షుడిగా భారత్ నుంచి తొలిసారిగా ఎన్నికైన తెలంగాణ బిడ్డ

* అంతర్జాతీయ విత్తన పరీక్ష ప్రమాణాల సంస్థ (ఇస్టా)



ఉపాధ్యక్షుడిగా తెలంగాణ విత్తన ధ్రువీకరణ, విత్తనాభివృద్ధి సంస్థల డైరెక్టర్ డాక్టర్ కే కేశవులు ఎన్నికయ్యారు.
* 1924లో ఏర్పాటైన ఈ సంస్థలో భారతదేశానికి ఉపాధ్యక్ష స్థానం లభించడం ఇదే మొదటిసారి.
* ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల అవసరాలకు అనుగుణంగా విత్తనచట్టాలను, పాలసీలను, మార్కెట్‌లో విత్తన నాణ్య త, నియంత్రణ, సరఫరా తదితర అంశాలపై తీసుకొనే నిర్ణయాల్లో ఇస్టా కార్యనిర్వహణ కమి టీ ప్రధానపాత్ర పోషిస్తుంది.
* ఇస్టా కమిటీలో ప్రెసిడెంట్, వైస్‌ప్రెసిడెంట్‌తోపాటు ఎనిమిది మంది సభ్యులు ఉంటారు.
* డాక్టర్ కేశవులు ఉపాధ్యక్ష పదవిలో 2022 వరకు కొనసాగుతారు. ఆ తర్వాత సంస్థ నిబంధనల ప్రకారం ఇస్టా అధ్యక్షుడిగా కేశవులు బాధ్యతలు స్వీకరించనున్నారు.
* ఇస్టా సంస్థ శత వార్షికోత్సవం కేశవులు నేతృత్వంలోనే జరిగే అవకాశం ఉన్నది. వచ్చే అంతర్జాతీయ విత్తన సదస్సు 2022ను న్యూజిలాండ్‌లో నిర్వహించాలని తీర్మానించారు.

**ఇస్టా నూతన కార్యవర్గం**

ఇస్టా కార్యనిర్వాహణ కమిటీ అధ్యక్షుడిగా స్టీవ్‌జోన్స్ (కెనడా), ఉపాధ్యక్షుడిగా డాక్టర్ కే కేశవులు (భారత్), కార్యవర్గసభ్యులుగా క్లెయిడ్ ముజాజు (జింబాబ్వే), వాలేరి కొకరేల్ (బ్రిటన్), శైల్వీ డ్యూకోర్నో (ఫ్రాన్స్), బెర్టా కిల్లర్‌మన్ (జర్మనీ), రిటా జేకే నెల్లీ (ఇటలీ), రూయెల్ సీ గెస్‌ముండో (ఫిలిప్పీన్స్), లీనా పియెటిల్లా (ఫిన్లాండ్), ఇగ్నోషియో అర్నషియాగ (అర్జెంటీనా) ఎన్నికయ్యారు.
* ఇస్టా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ కే కేశవులు సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు.
* ఇంటర్మీడియట్ వరకు వరంగల్ జిల్లాలో చదువుకొన్నారు. తమిళనాడులోని కోయంబత్తూరు అగ్రికల్చరల్‌వర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు.
* యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో పోస్ట్ డాక్టరల్ పరిశోధనలు చేసి విత్తనశాస్త్రంలో అనుభవం గడించారు.
* ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ వర్సిటీలో విత్తనశాస్త్ర విభాగానికి అధిపతిగా పనిచేశారు.
* యూఎస్ఏఐడీ భాగస్వామ్య సభ్యుడిగా ఈస్ట్ ఆఫ్రికన్, సౌత్ ఆసియా దేశాల్లో విత్తన పద్ధతుల అభివృద్ధిపై అధ్యయనం చేశారు.
* విత్తననిల్వలో ఆహారధాన్యాల నష్టాన్ని తగ్గించేవిధంగా అంతర్జాతీయంగా అంగీకరించిన వినూత్న సాధారణ విత్తననిల్వ పద్ధతులను కనిపెట్టారు.
* ఇస్టా, ఒఈసీడీ నేపాల్ అగ్రికల్చర్ రీసెర్చ్ కౌన్సి ల్, ఆసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సీపీబీఐ

ఆఫ్రికా, సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సీస్ ఆఫ్ టాంజానియా, బంగ్లాదేశ్‌తో కలిసి విత్తనరంగం అభివృద్ధికి కృషిచేశారు.

## ప్రపంచం మొత్తం ఉష్ణోగ్రతలలో జూన్ రికార్డు

* అత్యధిక ఉష్ణోగ్రతలతో గత జూన్ మాసం రికార్డులకెక్కింది.
* గతేడాదితో పోలిస్తే, ప్రపంచవ్యాప్తంగా జూన్ నెలలో సాధారణం కంటే 0.1 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా, యూరప్‌లో 2 డిగ్రీల సెంటీ గ్రేడ్ మేర అధికంగా రికార్డయ్యాయని యూరోపియన్ యూనియన్ ఆధ్వర్యంలో



పనిచేసే కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ సంస్థ వెల్లడించింది.
* ఫ్రాన్స్, జర్మనీ, ఉత్తర స్పెయిన్, ఇటలీలలో సాధారణం కంటే 10 డిగ్రీల మేర అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వివరించింది.
* ప్రపంచ వాతావరణ సంస్థ స్విట్జర్లాండ్ లోని జెనీవా లో ఉంది.
* భారత వాతావరణ పరిశోధన సంస్థ మహారాష్ట్రలోని పూనాలో ఉంది
* తెలంగాణాలో వాతావరణ పరిశోధన సంస్థ హైదరాబాద్ లోని బేగంపేట్ లో ఉన్నది.

## ఈసీబీ అధ్యక్షురాలిగా క్రిస్టిన్ లగార్డే

* అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఎండీ క్రిస్టిన్ లగార్డే యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఈసీబీ) కొత్త అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.
* 2011 నుంచి ప్రస్తుతం ఐఎంఎఫ్ చీఫ్‌గానే లగార్డే.



* యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ECB) ఫ్రాంక్‌ఫర్ట్, జర్మనీలో ఉంది. ఇది ఆమ్‌స్టర్డామ్ ఒప్పందం ద్వారా 1998 లో స్థాపించబడింది.
* యూరోజోన్‌కు చెందిన 19 దేశాలకు యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ కేంద్ర బ్యాంకుగా పనిచేస్తుంది.
* ఆస్ట్రియా, బెల్జియం, సైప్రస్, ఎస్టోనియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, గ్రీస్, ఐర్లాండ్, ఇటలీ, లాట్వియా, లిథువేనియా, లక్సెంబర్గ్, మాల్టా, నెదర్లాండ్స్, పోర్చుగల్, స్లోవేకియా, స్లోవేనియా మరియు స్పెయిన్.

## తెలంగాణలో మల్టీక్లాస్ సెయిలింగ్ సెయిలింగ్ పోటీలు ప్రారంభం.

* హైదరాబాద్ నగరం సెయిలింగ్ చాంపియన్‌షిప్ క్రీడకు సిద్ధమైంది
* హుస్సేన్ సాగర్‌ను వేదికగా చేసుకుని సెయిలింగ్ చాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించారు.




* గవర్నర్ నరసింహన్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు
* రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ(సాయ్) సహకారంతో ఈఎంఈ సెయిలింగ్ అసోసియేషన్, సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు జులై 7 వరకు జరుగుతాయి.
* మొత్తం 188 మంది సెయిలర్లు పోటీపడుతున్నారు. ఇందులో 21 మంది తెలంగాణ వారు ఉన్నారు.
*ఈ పోటీలు ప్రారంభమై 33 ఏండ్లు కావడం విశేషం.

## ఆస్కార్ అకాడమీలో భారతీయులు

* ఆస్కార్ పురస్కారాల అకాడమీలో భారతీయులకి చోటు దక్కింది. వారిలో సీనియర్ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్, పాపులర్ దర్శకులు అనురాగ్ కశ్యప్, గల్లీ బాయ్ డైరెక్టర్ జోయా అక్తర్‌తో



పాటు రితేష్ బత్రా, శ్రీనివాస్ మోహన్ ఉన్నారు.
* శ్రీనివాస్ మోహన్ ఇటీవల భారీ బడ్జెట్‌తో తెరకెక్కి విడుదలైన బాహుబలి 2, 2.ఓ చిత్రాలకి విజువల్ ఎఫెక్ట్స్ అందించారు.
* 2019 సంవత్సరానికి గాను ఆస్కార్ అకాడమీ సభ్యులుగా మొత్తం 842 సభ్యులు ఎంపిక కాగా, అందులో మన భారతీయులకి చోటు దక్కింది.
* ఈ ఏడాది ఆస్కార్ నామినేషన్ దక్కించుకునే చిత్రాలని పరిశీలించి వారిలో విజేతలని ఎంపిక చేసే

విషయంలో భాగస్వాములు కానున్నారు. గత ఏడాది షారూఖ్ ఖాన్, నసీరుద్దీన్ షా, టబు, మాధురీ దీక్షిత్‌కి ఆహ్వానం అందిన సంగతి తెలిసిందే .
* మొట్ట మొదటి అకాడమీ అవార్డుల ప్రధానోత్సవం మే 16, 1929లో హాలీవుడ్ లోగల హెూటల్ రూజ్వెల్ట్ లో జరిగింది.
* నటుడు డగ్లస్ ఫెయిర్ బ్యాంక్స్ మరియు విలియం డెమిలీ కలిసి ఆస్కార్ ఏర్పాటు చేశారు.
గతంలో ఆస్కార్ అవార్డ్స్ గెలుచుకున్న భారతీయులు
1. ఉత్తమ విదేశీ చిత్రం విభాగంలో నామినేట్ అయినా తొలి భారతీయ చిత్రం మదర్ ఇండియా (1958), రెండవ చిత్రం సలామ్ బాంబే (1988), మూడవ చిత్రం లగాన్ (2002)
2. ఆస్కార్ అవార్డు పొందిన తొలి భారతీయ వ్యక్తి భాను అథాయా (1982)
3.ఆస్కార్ లైఫ్ టైం అవార్డు పొందిన ఏకైక భారతీయుడు ,తొలిఆసియా వాసి సత్యజిత్ రే
4. AR రహమాన్ సంగీత విభాగంలో 2 ఆస్కార్ పొందిన తొలి భారతీయుడు.
5. గుల్జార్ ఒరిజినల్ సాంగ్ గా ఎంపికైన జయహెూ పాట రచనకు గాను AR రహమాన్ తోపాటు ఈ అవార్డు పొందారు.
6. రసూల్ పూకుట్టి  సౌండ్ మిక్సింగ్ విభాగంలో ఈ అవార్డు పొందాడు.
7. స్మైల్ పింకీ అనే చిత్రం డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ విభాగంలో ఎంపికై ఆస్కార్ అవార్డు పొందింది.

## భారత్‌కు 'నాటో భాగస్వామి' హెూదా

* అమెరికా నేతృత్వంలోని నాటో కూటమి సభ్య దేశాలతో సమాన హెూదాను భారతదేశానికి కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లును సెనేట్ ఆమోదించింది.
* ఈ బిల్లును ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్)లో నెలాఖరులోగా ప్రవేశపెట్టే అవకాశం ఉంది.




* ప్రతినిధుల సభలోనూ బిల్లు ఆమోదం పొందితే ఇజ్రాయెల్, దక్షిణ కొరియా వంటి దేశాల మాదిరిగా అమెరికాతో రక్షణ సహకారాన్ని మరింతగా పెంపొందించుకొనేందుకు వీలుకలుగుతుంది. * హిందూమహాసముద్రం ప్రాంతంలో ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, సముద్రపు దొంగతనాలను అడ్డుకోవటానికి, సముద్రంలో భద్రత విషయంలో అమెరికా తోడ్పాటునందిస్తుంది.
* ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో తూర్పు ఐరోపాలోని కమ్యూనిస్టు దేశాలను కలుపుకొని బలపడిన సోవియట్ యూనియన్‌ను అడ్డుకునేందుకు అమెరికా, ఐరోపా దేశాలు నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్(నాటో)ను ఏర్పాటు చేశాయి.
* 1949 ఏప్రిల్ 4న ఇది ఆవిర్భవించింది.
* అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, పోర్చుగల్, ఇటలీ, నార్వే, డెన్మార్క్, ఐస్‌లాండ్ తదితర దేశాలు దీనిపై సంతకాలు చేశాయి.
* ప్రస్తుతం ఐరోపా, ఉత్తర అమెరికాలోని 29+1 దేశాలు ఇందులో సభ్యత్వం కలిగి ఉన్నాయి. మరో 22 దేశాలు నాటో 'శాంతి భాగస్వామ్యం'లో పాలుపంచుకుంటున్నాయి.
* ఈ దేశాల వైశాల్యం ప్రపంచంలో 70% భూభాగం కావడం గమనార్హం.
* 2018 లో మాసెడోనియా 29వ సభ్య దేశంగా చేరింది.
* 30 వ సభ్య దేశంగా కొలంబియా చేరాయి.
* నాటోలో చేరనున్న తొలి లాటిన్ అమెరికా దేశంగా కొలంబియా గుర్తింపు పొందింది.
* నాటో ప్రధాన కార్యాలయం బ్రస్సెల్స్ (బెల్జియం)

## ఐఎంసీ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

* భారతీయ వైద్య మండలి (ఐఎంసీ) సవరణ బిల్లు-2019ను లోక్‌సభ ఆమోదించింది.
* భారతీయ వైద్య మండలి స్థానంలో బోర్డు ఆఫ్ గవర్నర్లు 26 సెప్టెంబర్, 2018 నుంచి రెండేళ్లపాటు కొనసాగడానికి ఈ బిల్లు వీలు కల్పిస్తుంది.




*

హెూమియోపతి మండలి బిల్లుకు పార్లమెంటు ఆమోదం
* హెూమియోపతి కేంద్ర మండలి (సీసీహెచ్) పునరుద్ధరణ కాలపరిమితిని ఏడాది నుంచి రెండేళ్లకు పెంచేందుకు వీలు కల్పించే బిల్లును పార్లమెంటు ఆమోదించింది.
* లోక్‌సభ ఆమోదించిన బిల్లుకు రాజ్యసభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది.

## ఏపీకి రూ. 8,654, తెలంగాణకు రూ.5375.29 కోట్లు విడుదల లోక్‌సభలో కేంద్రం వెల్లడి

* ఆర్థిక సంఘం(14వ) గ్రాంట్ల రూపంలో 2015-16 నుంచి 2019-20 వరకు ఏపీ పంచాయతీలకు



రూ.8654.09 కోట్లు, తెలంగాణలోని పంచాయతీలకు రూ.5375.29 కోట్లు విడుదల చేసినట్లు కేంద్రం తెలిపింది. * తలసరి సగటున రూ.488 చొప్పున ఆర్థికసాయం చేసినట్లు కేంద్రం తెలిపింది.
కేంద్ర రాష్ట్రాల  మధ్య, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాల మధ్య వనరుల విభజన సూచనల కోసం ఆర్టికల్ 280 ప్రకారం ఆర్థిక సంఘాలను నియమిస్తారు.
* ప్రస్తుతం అమలులో ఉన్న 14వ ఆర్థిక సంఘాన్ని 2013, జనవరి 2న నియమించారు.
* అధ్యక్షుడిగా డా. వైవీ రెడ్డి, శాశ్వత సభ్యులుగా సుష్మానాథ్, గోవిందరావు, సుదిప్తో ముండేల్, తాత్కాలిక సభ్యునిగా అభిజిత్‌సేన్, కమిషన్ కార్యదర్శిగా అజయ్ నారాయణ నియమితులయ్యారు.
* ఈ కమిషన్ సూచనలు 2015-20 మధ్యకాలంలో అమలవు తాయి.
* 15 వ ఆర్థిక సంఘం ఛైర్మన్ గా కేంద్ర మాజీ రెవెన్యూ కార్యదర్శి ఎన్ కే సింగ్ ని ప్రభుత్వం నియమించింది.
* 15 వ ఆర్థిక సంఘం  సిఫారసులు ఏప్రిల్ 1 2020 నుండి 2025 మర్చి 31 వరకు అమల్లో ఉంటుంది.

## ఫోర్డ్ కంపెనీ మాజీ ప్రెసిడెంట్ కన్నుమూత

* ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీ ఫోర్డ్ మోటార్స్ మాజీ ప్రెసిడెంట్ లీ ఐకాకా కన్నుమూశారు.
* పార్కిన్‌సన్ వ్యాధితో గత కొద్దిరోజులుగా బాధపడుతున్న ఆయన 94వ ఏట బెల్ ఏయిర్‌లోని



తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.
* లిడొ ఆంథోనీ ఐకాకా(లీ ఐకాకా) 1924లో పెన్సిల్వేనియాలోని అల్లెన్‌టౌన్‌లో ఇటాలియన్ దంపతులకు జన్మించారు.
* 1946లో ఫోర్డ్ మోటార్స్ కంపెనీలో ఇంజినీర్‌గా కెరీన్‌ను మొదలుపెట్టిన ఆయన ఆనతి కాలంలో ఫోర్డ్ కంపెనీ ప్రెసిడెంట్‌గా, క్రిస్లర్ కంపెనీ సీఈఓగా బాధ్యతలు నిర్వహించారు.
* లీ ఐకాక నేతృత్వంలోనే ఫోర్డ్ ముస్టాంగ్, క్రిస్లర్ వ్యాన్‌లు రూపుదిద్దుకున్నాయి.

Founded : June 16 : 1903; 116 years ago
Founder :  Henry Ford
Headquarters : : Dearborn, Michigan, U.S

## కేంద్ర జల సంఘము నూతన ఛైర్మన్ గా AK సిన్హా నియామకం

కేంద్ర జల సంఘము నూతన ఛైర్మన్ గా AK సిన్హా నియామకం అయ్యారు
ఈయన ఇప్పటివరకు గంగా ఫ్లడ్ కంట్రోల్ ఛైర్మన్ గా ఉన్నారు
కేంద్ర జల సంఘము ఛైర్మన్ గా ఉన్న మసూద్ ఉస్సేన్ పదవి విరమణ చేయడంతో ఆ స్థానంలో AK సిన్హా ను కేంద్ర ప్రభుత్వం నియమించింది.

## విజయవాడలో తొలి 'ఆధార్ సేవా కేంద్రం'

* భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఆధ్వర్యంలో తొలి సారిగా రెండు ఆధార్ సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి.
* ప్రస్తుతం దిల్లీ, విజయవాడల్లో ఒక్కొక్కటి చొప్పున ప్రారంభమయ్యాయి.
* వీటిని యూఐడీఏఐ నేరుగా నిర్వహిస్తుంది.
* ఈ ఏడాది చివరికి దేశవ్యాప్తంగా మొత్తం 114 ఆధార్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.
* ప్రస్తుతం బ్యాంకులు, తపాలా కార్యాలయాలు ఆధార్ సంబంధిత సేవలను అందిస్తున్నాయి. వీటికి అదనంగా ఆధార్ సేవా కేంద్రాలు కొనసాగుతాయి.
* ఆధార్ అనేది 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య.

మంత్రిత్వ శాఖ: Ministry of Electronics and Information Technology, India
ప్రారంభం : 28 జనవరి 2009
Chairman : J. Satyanarayana, IAS, Chairman, UIDAI
CEO, UIDAI : Dr. Ajay Bhushan Pandey, IAS, CEO, UIDAI

## సర్పంచ్‌కే హరితహారం బాధ్యత

* రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించతలపెట్టిన హరితహారం బాధ్యత మొత్తం గ్రామ సర్పంచ్‌లపైనే వేసింది.
* నూతన పంచాయతీరాజ్ చట్టంలో తీసుకొన్న నిర్ణయాలను మరోసారి వివరిస్తూ పంచాయతీరాజ్‌ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది.
* సర్పంచ్‌లు తొలి టాస్క్‌గా హరితహారాన్ని నిర్వహించాలని సూచించింది.
* ప్రతీ ఇంటి ముందు మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవడంతోపాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా సర్పంచ్‌లదేనని పేర్కొన్నారు.
* తెలంగాణకు హరితహారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అటవీకరణ కార్యక్రమం.
* హైదరాబాద్ నగరంలో ఒక్కరోజులోనే 25 లక్షల మొక్కలు, ఒకేరోజు లక్షమంది 163 కిలోమీటర్ల పొడవునా నిలబడి మొక్కలు నాటి రికార్డు సృష్టించడం జరిగింది.
* ప్రతీ రెండు గ్రామాలకు ఒక నర్సరీ చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4,213 నర్సరీలు ఏర్పాటుచేశారు.
* తెలంగాణాలో మొదటి హరితహారం కార్యక్రమం 2015 జులై 3న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల లో చిలుకూరు బాలాజీ దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చే అధికారికంగా ప్రారంభించబడింది.
* రెండవ విడుత హరితహారం కార్యక్రమం 2016 జులై 8 నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి వద్ద ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చే అధికారికంగా ప్రారంభించబడింది.
* 2016 లోనే 46 కోట్ల మొక్కలు నాటడం జరిగింది.
* మూడవ విడుత హరితహారం కార్యక్రమం ప్రపంచంలోనే అతి పెద్ద మానవ ప్రయత్నంగా చేపట్టిన తెలంగాణ హరితహారం 2017 జులై 12 కరీంనగర్ జిల్లా లోయర్ మానేరు డ్యామ్ వద్ద కెసిర్ ప్రారంభించారు .
* నాల్గవ విడుత హరితహారం 2018 ఆగస్ట్ 1 గజ్వేల్ లోని ఇందిరాపార్క్ దగ్గర కెసిర్ ప్రారంభించారు .

## తానా ప్రతిష్ఠాత్మకమైన అవార్డులు

* ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) ప్రతిష్ఠాత్మకమైన అవార్డులను ఈ ఏడాది పలువురు ప్రముఖులకు అందిస్తున్నట్లు తానా అధ్యక్షుడు సతీష్ వేమన తెలిపారు.
* 22వ మహాసభలు వాషింగ్టన్ డీసీలో గురువారం నుంచి 6వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు
* ఎన్టీఆర్ కల్చరల్ అవార్డ్‌కు ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణ
* తానా గుత్తికొండ రవీంధ్రనాథ్ సర్వీస్ అవార్డ్ కోసం డాక్టర్ గంగా చౌదరిని
* గిడుగు రామ్మూర్తి అవార్డుకు డాక్టర్ గారపాటి ఉమామహేశ్వరరావు
* ప్రతిష్ఠాత్మకమైన తానా జీవన సాఫల్య పురస్కారాన్ని ఎస్వీవీ చైర్మన్ తుమ్మల నరేంద్ర చౌదరి
* తానా లేదా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA లేదా Telugu Association of North America) అనేది ఉత్తర అమెరికాలో నివసిస్తున్న తెలుగు ప్రజల సంఘం. తెలుగు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి మరియు పరివ్యాప్తం చేయడానికి, తెలుగు ప్రజల మరియు వారి సంతతి యొక్క గుర్తింపుని కాపాడడానికి, మరియు తెలుగు సాహిత్య, సాంస్కృతిక, విద్యా, సాంఘిక, సేవా చర్చలకు ఓ వేదికగా నిలవడానికి ఈ సంఘం ఏర్పాటైంది.
* తానా మొదటి జాతీయ సమావేశం 1977 లో జరిగింది. లాభాపేక్షలేని సంస్థగా 1978లో అధికారికంగా ఏర్పాటైంది.
* ముప్పైవేలకు పైగా సభ్యులుకల తానా అతి పెద్ద ఇండో-అమెరికా సంఘాల్లో ఒకటి.
* తానా అధ్యక్షుడు సతీష్ వేమన

Sports Journalists Federation of India 2019 Awards: స్పోర్ట్స్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అఫ్ ఇండియా 2019 అవార్డ్స్
SJFI Medal (Highest Honour): ప్రకాష్ పదుకొనె (బ్యాడ్మింటన్).
Sportsperson of the Year Award: పంకజ్ అద్వానీ (బిలియర్డ్స్ మరియు స్నూకర్స్) and బజరంగ్ పూనియా (రెస్లింగ్ ).

Emerging Talent of the Year Award: సౌరభ్ చౌదరి (షూటింగ్ ).
Team of the Year Award: విదర్భ క్రికెట్ టీం .

